క్లుప్తంగా

పంటకోత ప్రయోగాల పరిశీలన



పంటదిగుబడిని పరిశీలిస్తున్న జేసీ మయూర్ అశోక్

జామి: మండలంలోని జాగరం గ్రామంలో రంభ తిరుపతినాయుడు పొలంలో బుధవారం చేపట్టిన వరి పంట కోత ప్రయోగాన్ని జేసీ మయూర్ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావుతో కలిసి పరిశీలించారు. ఎకరానికి 30 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనాకట్టారు. మండలంలో మిగతా గ్రామాల్లో పంట కోత ప్రయో గాలు, దిగుబడులపై వ్యవసాయశాఖ సిబ్బందిని జేసీ ఆరా తీశారు. ఏడీఏ ఎల్.విజయ, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, ఏఓ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజినిగిలో ఆయుర్వేద వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యుడు మోహన్‌రావు

జామి: విజినిగిరి గ్రామంలోని యోగా కేంద్రంలో ఐఐటీ చెన్నై వారి సహకారంతో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. కొట్టాం పీహెచ్‌సీ ఆయుష్ వైద్యాధికారి జి.వి.మోహన్‌రావు 70 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ కిలారి సూర్యారావు, యోగా మాస్టర్ కొవ్వాడ శ్రీనివాసరావు, హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



కొత్తవలస యూటీఎఫ్ నూతన కార్యవర్గం

కొత్తవలస: యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆసంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ఎస్. ఎస్.ప్రసాద్, అధ్యక్షుడిగా సీహెచ్. నిర్మలాదేవి, ప్రధాన కార్యదర్శిగా జి. విజయగౌరి, కార్యదర్శులుగా ఎస్.నాయుడుబాబు, సీహెచ్.శ్రీనివాసరావు, టి.సూర్యప్రకాష్, వి.ఏ.ప్రసాద్, వై.పద్మావతి, ఏ.జె. రామారావు, కోశాధికారిగా సీహెచ్.రవికుమార్, ఉపాధ్యక్షులుగా పి.కనకరత్నం, వి.సురేష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వి.మురళీధర్, సీహెచ్.విజయబాపన్న, పి.వెంకటరావు, ఎస్.వాసు,పి.రమేష్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గంతో జిల్లా కార్యవర్గ సభ్యు లు ప్రమాణస్వీకారం చేయించారు.

పీహెచ్‌సీ సందర్శన



వైద్యసిబ్బందితో సమావేశమైన డీఎంహెచ్‌ఓ బాలభాస్కరరావు

వేపాడ: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఓపీ నమోదుతో పాటు రికార్డులు, ఆస్పత్రి గదులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. గర్భిణుల వివరాలను ఆర్‌సీహెచ్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఆయన వెంట వైద్యాధికారులు రాజు, ధరణి, సీహెచ్‌ఓ ఆంజనేయులు ఉన్నారు.

సేవలతోనే గుర్తింపు



వైద్యాధికారి షర్మిళ దంపతులను సత్కరిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

గుర్ల: ఏ ఉద్యోగికైనా సేవలే గుర్తింపునిస్తాయని గుర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి చెన్నయ్ అన్నారు. గుర్ల పీహెచ్‌సీ వైద్యాధికారిగా విధులు నిర్వర్తించి, ఉన్నత చదువుల కోసం వెళుతున్న వైద్యాధికారి బి.షర్మిళ, ప్రవీణ్‌కుమార్ దంపతులను పీహెచ్‌సీ సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించారు. హోమియోపతి వైద్యాధికారి వెంకట మధు, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొ న్నారు.

నేత్రశస్త్రచికిత్సలకు తరలింపు

కొత్తవలస: మండలంలోని గత నెలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులో నేత్ర శస్త్రచికిత్సలకు వైద్యసిబ్బంది 53 మందిని ఎంపిక చేశారు. వీరిని విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి శస్త్రచికిత్సల నిమిత్తం ప్రత్యేక బస్సులో బుధవారం తరలించామని వైద్యాధికారి గోపాలకృష్ణ తెలిపారు. ఆప్తాలమిక్ అధికారి సీహెచ్.ఈశ్వరరావు మాట్లాడుతూ 53 మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేసి మందులు,కళ్లద్దాలు అందజేస్తామన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



చీపురుపల్లి(గరివిడి): కె.ఎల్.పురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు అన్నారు. చీపురుపల్లి,గజపతినగరం,ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో బుధవారం' ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డులను ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. గ్రామాల్లో స్థానిక, మండల నాయకులు, గ్రామపెద్దలతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులు పల్లెనిద్ర చేశారు.

– చీపురుపల్లి/ ఎస్.కోట/గజపతినగరం సాక్షి నెట్‌వర్క్



జామి: జే.డి.వలసలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సరయు, ఎంపీపీ అరుణ



గంట్యాడ: పెణసాంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు



చీపురుపల్లి: మెట్టపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కొత్తవలస: గులివిందాడ సచివాలయం వద్ద మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీదేవి



లక్కవరపుకోట: మల్లివీడులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు



మెంటాడ(గజపతినగరం రూరల్): మధుపాడలో పార్టీ జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మెరకముడిదాం: భైరిపురంలో పల్లెనిద్ర చేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నాయకులు



వేపాడ: సోంపురంలో అల్పాహారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



గుర్ల: జమ్ములో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సూర్యనారాయణరాజు, సన్యాసినాయుడు, బంగారునాయుడు



వేపాడ: వావిలపాడులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



బొండపల్లి: గరుడుబిల్లిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంనాయుడు

పక్కాగా కులగణన చేపట్టాలి



బొండపల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు



చీపురుపల్లి: కులగణనపై శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనీ తహసీల్దార్ గోవిందరావు

చీపురుపల్లి: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కులగణనను పక్కాగా చేపట్టాలని నియోజకవర్గ మాస్టర్ ట్రైనీ, గరివిడి తహసీల్దార్ తాడ్డి గోవిందరావు చెప్పారు. కులగణనపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 27 నుంచి కుల గణన ప్రారంభించాలన్నారు. ఎంపీడీఓ, తహసీల్దార్, ఈఓ పీఆర్డీ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు మూడు బృందాలుగా ఏర్పడి వారం రోజుల్లో కులగణన పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రతీ ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యుల వివరాలను తమకు ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ గిరిబాల, తహసీల్దార్ ఎం.సురేష్, ఈఓపీఆర్డీ అన్నపూర్ణదేవి పాల్గొన్నారు.

గడువులోగా పూర్తి చేయాలి

బొండపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో కులగణనను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మండలంలోని సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెళ్లి కులగణన చేయాలని చెప్పారు. కుటుంబ పెద్దతో బయోమెట్రిక్ వేయించాలని సూచించారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, తహసీల్దార్ డి.జి.ఎస్.ప్రసాదరావు, బొండపల్లి,గజపతినగరం ఎంపీడీఓలు వై.వి.రాజేంద్రప్రసాద్,కె.కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పంబావిళక్కు



అయ్యప్ప పల్లకీ సేవలో దేవతామూర్తుల వేషధారణలో చిన్నారులు, స్వాములు

శృంగవరపుకోట: పట్టణంలోని శ్రీనివాసకాలనీలో మణికంఠ ధర్మశాస్త పీఠం నేతృత్వంలో అయ్యప్ప దీక్షాదారులు బుధవారం సాయంత్రం పంబావిళక్కు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్య ప్ప దీక్షాదారులంతా గురుస్వాముల నేతృత్వంలో పంబాచద్వి పేరిట సుమారు 400 మందికి అన్నదానం చేశారు. సాయంత్రం అయ్యప్ప పల్లకి సేవ నిర్వహించారు. స్వాములు, చిన్నారులు, వివిధ దేవతామూర్తుల వేషధారణలతో పల్లకీ సేవలో పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

సకాలంలో రుణాలు చెల్లించాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ఏజీఎం ఉమామహేశ్వరరావు

దత్తిరాజేరు: డ్వాక్రా సంఘాల సభ్యులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా, సకాలంలో చెల్లించాలని డీఆర్‌డీఏ ఏజీఎం ఏ. ఉమామహేశ్వరరావు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండల వీఏఏలతో బుధవారం ఆయన సమావేశమయ్యారు.ఈసందర్భంగామాట్లాడుతూ స్త్రీనిధి,ఉన్నతి రుణాలు కావాల్సిన వారికిత్వరగా మంజూరు చేయించాలని చెప్పారు. తీసుకున్న రుణం డబ్బులను సద్విని యోగం చేసుకునేలా చూడాలని సూచించారు. వెలుగే ఏరియా కో-ఆర్డినేటర్ రవి, ఏపీఎం అచ్యుతరావు,సీసీలు పాల్గొన్నారు.

నేడు సత్యసాయి జయంతి

గజపతినగరం: స్థానిక సత్యసాయి గీతామందిరంలో సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలు గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి పూజలు నిర్వహిస్తామని, నారాయణసేవలో భాగంగా సాయంత్రం సత్యసాయిబాబా చిత్రపటంతో ఊరేగింపు ఉంటుందని చెప్పారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

లక్కవరపుకోట: మండలంలోని మల్లివీడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విజయనగరం రూరల్ ఏఈ జి.సురేష్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గనివాడ రూరల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలను ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుపనులు చేపట్టనున్న నేపథ్యంలో జమ్మాదేవీపేట,రంగాపురం,దాసుళ్లపాలెం,గనివాడ,చందులూరు, మార్లాపల్లి, కిత్తన్నపేట,తామరాపల్లి తదితర గ్రామాలకు విద్యుత్‌సరఫరా ఉండదని పేర్కొన్నా రు.

పూరిల్లు దగ్ధం

జామి: జాగరం గ్రామంలో బుధవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో జాన సన్నిబాబు పూరిల్లు దగ్ధమైంది. స్థానికులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు.

వైద్య సిబ్బంది పనితీరుపై సమీక్ష

శృంగవరపుకోట: మండలంలోని కొట్టాం పీహెచ్‌సీలో ఆ పీహెచ్‌సీ పరిధి సచివాలయాల వైద్యసిబ్బంది పని తీరుపై డీఎంహెచ్‌ఓ భాస్కరరావు బుధవారం సమీక్ష నిర్వహించారు. సరైన పనితీరు చూపని అయిదు సచివాలయాల వైద్యసిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కొట్టాం పీహెచ్‌సీ వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో బోరు ఏర్పాటు

బొండపల్లి: మండలంలోని అంబటివలస గ్రామ శ్మశానవాటికలో మండల పరిషత్ నిధులు రూ.1.25 లక్షలతో హ్యాండ్ బోరు ఏర్పాటుకు బుధవారం డ్రిల్లింగ్ పనులు చేపట్టారు. ఈ పనులను ఎంపీటీసీ తాళ్లపూడి అప్పలనాయుడు ప్రారంభించారు. శ్మశానవాటిక వద్ద బోరు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తీరిన తరగతి గదుల సమస్య

గజపతినగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో పాత మండల పరిషత్ కార్యాలయ భవనంలో ఆరుగదులను తరగతుల నిర్వహణకు వినియోగించుకోనున్నట్లు ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ తెలిపారు. తరగతిగదులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో తరగతి గదుల సమస్యను ఎమ్మెల్యే బొత్సఅప్పలనరసయ్య దృష్టికి తీసుకువెళ్లామని, ఆయన అధికారులతో మాట్లాడి ఖాళీగా ఉన్న పాత మండల పరిషత్‌కార్యాలయంలోని ఆరు గదులను కళాశాల నిర్వహణకు అప్పగించారని చెప్పారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

గజపతినగరం: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని స్థానిక అగ్నిమాపక శాఖ అధికారి రవిప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని సూర్యమహల్‌థియేటర్ వద్ద ప్రజలు,థియేటర్ సిబ్బందికి అగ్నిప్రమాదాల నియంత్రణపై బుధవారం అవగాహన కల్పించారు. సినిమా థియేటర్లు, అపార్ట్‌మెంట్లలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. ఇళ్లలో వంటచేసేటప్పుడు గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వచ్చినప్పుడు భయంతో పరుగులు తీయకుండా దలసరి క్లాత్ లేదా గోనే సంచులను నీటిలో తడిపి సిలిండర్‌ను చుడితే వెంటనే మంటలు ఆగిపోతాయని చెప్పారు.అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

వేపాడ: క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను మండల, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 'జగనన్నకు చెబుదాం' కార్యక్ర మం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జేసీ మయూర అశోక్, ఆర్డీఓ సూర్యకళ హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. విద్యుత్, భూ సంబంధిత, ఉపాధి, పింఛన్లు, రోడ్ల విస్తరణ, అభివృద్ధి, తదితర సమస్యలపై 80 వినతులు అందాయి. వేపాడ-ఆనందపురం రహదారి నుండి చినగుడిపాల, బోజంకివాని కల్లాలకు రోడ్డు నిర్మించాలని డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, వావి లపాడు రోడ్డు విస్తరణ కోసం సర్పంచ్ బీల రాజే శ్వరి కోరారు. అలాగే గిరిజన గ్రామం మారికకు నిర్మిస్తున్న రోడ్డు పనులు మధ్యలో ఆగిపో యాయని, పూర్తిచేయాలని కోరుతూ గిరిజనులు కృష్ణ, వీర్రాజు విన తిపత్రం అందజేశారు. బొద్దాం ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్లు శిథిలమయ్యాయని, వాటిస్థానంలో ఇళ్లు మంజూరు చేయాలని, కాలనీలో రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టాలని మాలమహానాడు నేతలు, ఆ కాలనీ వాసులు అర్జీ అందజేశారు. భూసమస్యలపై పలు గ్రామాల ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యా దులన్నింటికీ సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్క రించి, నివేదికలు అందజేయాలని సూచించారు. అలాగే గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాల్లో ప్రతీ సోమవారం నిర్వహించే 'స్పందన'లో అందే ఫిర్యాదులకు పరి ష్కారం చూపాలని, లేకుంటే సం బంధిత సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. జెడ్పీ సీఈఓ రాజ్‌కుమార్, డీఈఓ లింగేశ్వరరెడ్డి, ఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ, బాలికల గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ పద్మజ, ఎంపీడీఓ కూర్మనాథ్ ప ట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంఈఓ బాలభాస్కరరావు, ఏఈఈలు, మహమ్మద్ ఆలీ, దేవీ, ఆర్అండ్‌బీ ఏఈ రామన్, ఎస్.కోట సీఐ బాలసూర్యారావు, ఎస్ఐ రాజేష్, గృహనిర్మాణ, ఉపాధి, వెలుగు, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి కసరత్తు

- ఫొటో సిమిలర్ ఎంట్రీల తొలగింపునకు చర్యలు
- రిజిస్టర్ పోస్టు ద్వారా ఓటర్లకు సమాచారం
- ఒకరికి ఒక చోట మాత్రమే ఓటు ఉండేలా చర్యలు : ఆర్డీఓ శాంతి



మాట్లాడుతున్న ఆర్డీఓ శాంతి

చీపురుపల్లి: తప్పులు, డబుల్ ఎంట్రీలు లేని సక్రమమైన ఓటర్ల జాబితాను ప్రచురించడమే లక్ష్యంగా కసరత్తు చేస్తున్నామని రెవెన్యూ డివిజినల్ అధికారి (ఆర్డీఓ) బి.శాంతి స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 2024 జనవరి 5న తుది ఓటర్ల జాబితాను ప్రచురించేందుకు బీఎల్‌ఓలు, ఎన్నికల సిబ్బంది తో కలిసి పని చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఓటర్ల జాబితాల్లో ఫొటో సిమిలర్ ఎంట్రీ (పీఎస్‌ఈ) విధానంలో రెండు చోట్ల ఓటు ఉన్న వారిని గుర్తించామని తెలిపారు. నియోజకవర్గంలో 6,800 వరకు డబుల్ ఎంట్రీ ఓట్లు ఉన్నాయని స్పష్టం చేశారు. వీరికి ఏదో ఒక చోట మాత్రమే ఓటు హక్కు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డబుల్ ఓట్లు ఉన్న 6,800 మందికి రిజిస్టర్ పోస్టులో విల్లింగ్ లెటర్ పంపిస్తున్నామని, అందులో ఓటరు ఎక్కడ ఓటు ఉంచాలనుకుంటున్నాడో ఎంపిక చేసుకుని తిరిగి తమకు పంపించాల్సి ఉంటుందన్నారు. మరోవైపు బీఎల్‌ఓలు వారి ఇళ్లకు వెళ్లి పరిశీలన చేస్తారని చెప్పారు. ఓటు హక్కు నమోదు, అభ్యంతరాలపై డిసెంబర్ 12 వరకు ఎన్నికల కమిషన్ గడువు ఇచ్చిందన్నారు. ఓటర్ల నమోదుపై అవగాహన కల్పిస్తున్నామని, డిసెంబర్ 2, 3 తేదీల్లో అన్ని పోలింగ్ బూత్‌ల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్న ట్లు పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక



కొత్తవలస: ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ చక్రవర్తి, పీఈటీలు



గుర్ల: ఎంపికైన వల్లాపురం విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొత్తవలస: అప్పన్నపాలెం సమీపంలోని ఓపీ జిందాల్ విద్యామందిర్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డి.చక్ర వర్తి బుధవారం తెలిపారు. ఇటీవల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. అండర్ -14 బాలుర విభాగంలో బాస్కెట్ బాల్ పోటీలకు అంకిత్ యాదవ్, హ్యాండ్ బాల్‌కు జి.హిమధర్, ఫుట్ బాల్‌కు ఓంప్రకాష్, త్రోబాల్‌కు ఎం.మాధవ్ ఎంపికయ్యారు. అలాగే అండర్-17 బాలుర విభాగంలో బాస్కెట్ బాల్ పోటీలకు జె.ప్రవీణ్‌కుమార్, ఫుట్ బాల్ జి.చరణ్, బాలికల విభాగంలో హ్యాండ్‌బాల్ పోటీలకు వి.గీతిక, త్రోబాల్ పోటీలకు ఎం.నిహారిక ఎంపికయ్యారు. వీరిని పాఠశాల సెక్రటరీ దినేష్‌శర్మ, జాయింట్ సెక్రటరీ జె.గోపాలకృష్ణ, పీఈటీలు అభినందించారు.

వల్లాపురం ఉన్నత పాఠశాల నుంచి..

గుర్ల: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు వల్లాపురం హైస్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు పలువిభాగాల్లో ఎంపికయ్యారని ఆ పాఠశాల పీడీ ఎం.తిరుపతిరావు బుధవారం తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో కబడ్డీ పోటీలకు పి.జగదీష్, అండర్-14 బాలికల విభాగంలో త్రోబాల్ పోటీలకు ఎం.తేజ, పి.భవాని అండర్ -17 త్రోబాల్ పోటీలకు భార్గవి ఎంపికయ్యారు. వీరిని హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయులు అభినందించారు.



శృంగవరపుకోట: విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం విద్యార్థులు

శృంగవరపుకోట: రాష్ట్రస్థాయి అండర్-17 బాస్కెట్ బాల్ పోటీలకు మండలంలోని ధర్మవరం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల పీడీ శ్రీరాములు తెలిపారు. మండలంలోని వెంకటరమణపేటలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో బాలుర విభాగంలో బూరాడ యోగి, బాలికల విభాగంలో వీరవరపు కావ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టులో స్థానం సంపాదించారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

మెగా వైద్యశిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చీపురుపల్లి(గరివిడి): సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గరివిడి పట్టణంలోని రామేశ్వరికాలనీలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో దాస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా నేత్ర, జనరల్ వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. సత్యసాయి మందిరం వద్ద ఏర్పాటు చేసిన ఈవైద్య శిబిరాలను గరివిడి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొణిశ కృష్ణం నాయుడు ప్రారంభించారు. శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 40 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అలాగే 200 మందికి బీపీ, రక్త, ఇతర వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సత్యసాయి మందిరం కన్వీనర్ బి.రాము, ట్రస్టు సభ్యులు వాండ్రంగి వెంకటేష్, శంకరరావు, గణపతిరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సర్పంచ్ పి.ప్రమీలకుమార్, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, నాయకులు వలిరెడ్డి లక్ష్మణ, ప్రభాత్ పాల్గొన్నారు.

వరికోతలు వాయిదా వేసుకోండి

బొండపల్లి: రానున్న రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరికోతలు వాయిదా వేసుకోవాలని ఏఓ పి.వి.మల్లికార్జునరావు బుధవారం ఓ ప్రకటనలో సూ చించారు. వర్షానికి వరి పనలు తడిసిపోతే ఉప్పనీటి ద్రావణాన్ని పిచికారీ చేయాలని వివరించారు.